RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 61 పేజీలు : 6 మంగళవారం 27 ఆగస్టు 2024

Digital Edition

## ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరగకుండా చూడాలి

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఎస్సీ వర్గీకరణపై ఒక కమిటీని నియమించి, ఆ రిపోర్ట్ ఆధారంగా అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మాల, మాదిగలకు సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ మాల సామాజికవర్గం ప్రజాప్రతినిధులు, మాల మహానాడు నేతలు అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ని కలిశారు.ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరగకుండా చూడాలని వారు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి ని కలిసినవారిలో ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , మట్టా రాగమయి గారు, చిక్కుడు వంశీకృష్ణ గారు, కేఆర్ నాగరాజు , ఎంపీ గడ్డం వంశీ , మాల మహానాడు నేతలు చెన్నయ్య తదితరులు ఉన్నారు.



## రాష్ట్రమంతటా హైడ్రా...

**మన సాక్షి గొంతుకడెస్క్**



హైడ్రా చర్యలకు ప్రజామోదం ఉందని, ఈ తరహా చర్యలు రాష్ట్రమంతటా విస్తరిస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ అంతటా చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు. సోమవారం ఇక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. వాటి వివరాలు సేకరించే పనిలో ప్రభుత్వం ఉందన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆక్రమణలకు గురైన చెరువుల వివరాలను తమకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ పరిధిలో హైడ్రా చేపట్టిన చర్యలను ప్రజలంతా ఆమోదిస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పరిరక్షణ తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని ధ్యేయంతో ప్రభుత్వం ఉందని మంత్రి పొన్నం అన్నారు. గతంలో ఎక్కడ చెరువులు ఉన్నాయో స్వచ్ఛంద సంస్థలకు, స్థానికులకు తెలుస్తాయని, ఎవరైనా పోలీసు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. చెరువుల పరిరక్షణ స్థానికులదేనని అన్నారు. ప్రభుత్వానికి ఎవరి మీద రాజకీయ కక్ష సాధింపు లేదని తేల్చి చెప్పారు.

## పేదలకు మంచి విద్యను అందిస్తాం

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కులు అందజేత

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తంచెక్కులను సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం పంపిణీ చేశారు. సివిల్స్లో ప్రిలిమ్స్ పాసై మెయిన్స్కు ప్రిపేర్ అవుతున్న 135 మందికి ఆర్థికసాయం అందించారు. ఒక్కొక్కరికి రూ. లక్ష చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. 90 రోజుల్లోనే 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని, మరో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని పేర్కొన్నారు. ఉన్నత స్థాయిలో తెలంగాణ యువత రాణించాలని, అందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పేదలకు మంచి విద్యను అందిస్తామని, ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఉద్యోగ నియామకాల కోసం చిత్తశుద్ధిలో పనిచేస్తున్నాం. సివిల్స్ విద్యార్థులకు ఆత్మస్థైర్యం ఇవ్వడం కోసం మా ప్రయత్నం. రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్ సర్వెంట్లు రావాలని ఆశిస్తున్నాం. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్ఠను పెంచాలి. మెయిన్స్లో ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తాంగతంలో సచివాలయంలోరి రానివ్వని పరిస్థితి ఉండేది. సచివాలయంలోకి వెళ్తే అరెస్ట్ చేయించారు. చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. పరిశ్రమలు పెట్టే వాళ్లంతా వృత్తి నైపుణ్యం కలిగిన వాళ్ల కోసం వెతుతుకున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తాం.యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా క్రీడాకారులకు శిక్షణ ఇస్తాం. 2028 ఒలింపిక్స్లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నాం. పేద పిల్లలకు న్యాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసింది. వచ్చే 10, 15 రోజుల్లో అన్ని యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తాం. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం. ' అని తెలిపారు.'సివిల్స్లో మంచి ర్యాంకులు సాధించి తెలంగాణకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలి. సివిల్స్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న వారికి కొంతైనా ఉపశమనం లభిస్తుంది. మన రాష్ట్రం నుంచి ఐఎఎస్ అయిన వారు ఏ రాష్ట్రంలో పనిచేసినా.. మనకు గర్వకారణమే.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ను 5 వేల కోట్ల తో ఏర్పాటు చేస్తున్నాం. మా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. గ్లోబలైజేషన్కు అనుగుణంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందుకుంటున్న వారిలో ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 21 మంది. ఓబీసీ కేటగిరిలో 62 మంది. ఎస్సీ కేటగిరిలో 19 మంది.. ఎస్టీ కేటగిరీలు 33 మంది. ఎస్టీ కేటగిరిలో 33 మందిలో 22 మంది మహిళా అభ్యర్థులుఉండడంస్ఫూర్తిదాయకం. దేశంలో ఈ తరహా పథకం అమలు తొలిసారి.' అని తెలిపారు.

## రుణమాఫీకాని రైతులకు ప్రభుత్వం తీపికబురు

**మన సాక్షి గొంతుక డెస్క్**



రుణమాఫీకాని రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అర్హులై ఉండి ఇతర కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతుల ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకోనున్నారు.

దీనికోసం ప్రత్యేకంగా రైతు భరోసా పంట రుణమాఫీ యాప్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ పొందించింది. ఈ యాప్ ను ఆదివారం అన్ని జిల్లాల వ్యవసాయాధికారులు, డివిజన్, మండల అధికారులు, విస్తరణాధికారులకు పంపించారు. రుణమాఫీ వర్తించని వారి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయి సమాచారం తెలుసుకుని యాప్ లో స్థానిక పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలని సూచించింది. ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా కొందరి రైతుల వివరాలను నమోదు చేసి పరీక్షించాలని అధికారులను ఆదేశించింది.మంగళవారం నుంచి సర్వే ద్వారా యాప్ లో వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసినా తమకు మాఫీ కాలేదని రైతులు వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి అకౌంట్లను చెక్ చేసినప్పుడు రేషన్ కార్డు లేదని, చాలా మందికి కుటుంబ నిర్ధారణ కావాల్సి ఉందనే కారణాలు తెలిసాయి. రుణమాఫీ వర్తించని వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక యాప్ ను రూపొందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అసదుద్దీన్ ఒవైసీ కృతజ్ఞతలు

**మన సాక్షిగొంతుక డెస్క్**



కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన వర్ఫ్ చట్టసవరణ బిల్లుపై అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సదర్భంగా అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన వర్ఫ్ బోర్డు సవరణ బిల్లును దేశంలోనే మొదటగా తిరస్కరించిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బిల్లు తిరస్కరణకు మద్దతు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సదర్భంగా అసదుద్దీన్ ఒవైసీ కృతజ్ఞతలు చెప్పారు.అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కలిశారు. కలిసి వర్ఫ్ బోర్డు అంశంపై చర్చించారు. సీఎంను కలిసిన వారిలో అసదుద్దీన్తో పాటు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ప్రెసిడెంట్ ఖలీద్ సైఫుల్లా రెహ్మానీ ఉన్నారు. భూములను నియంత్రించడమే వర్ఫ్ బోర్డ్ పని అన్నారు. వాటి మీద ప్రభుత్వం నియంత్రించడానికి పూనుకోవడం సరికాదన్నారు. అవినీతిపై ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం స్పందిస్తే బాగుంటుందని సూచించారు. హర్యానా, జమ్ము కశ్మీర్, మహారాష్ట్ర, ఝార?ండ్లో ఎన్నికలు జరుగుతున్నాయని, దుర్బుద్ధితో మత విభజనను సృష్టించి ఓట్లు పొందాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు.

## రేవంత్ కు జైలు కు వెళ్లే ముప్పు..


**మన సాక్షి గొంతుక డెస్క్**



సిపిఐ నారాయణ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసారు. హైదరాబాద్ లో హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేత పైన స్పందించారు. నాగార్జున ఎఫ్ఎల్లోనే నిర్మాణం చేశారని తెలిపారు.హైడ్రా పనితీరు అభినందనీయమని కొనియాడారు. ఎన్ కన్వెన్షన్ విషయంలో నాగార్జున నుంచి డబ్బులు వసూలు చేసి.. చెరువు నిర్మాణం చేయాలన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ పై ఒత్తిడి ఖాయమంటూనే కీలక హెచ్చరిక చేసారు.హైడ్రా కూల్చివేతలతో బడా బాబులు అయినా జైలుకు వెళ్లాల్సి వస్తుంది..లేకుంటే వారి ఒత్తిడితో ముఖ్యమంత్రి రేవంత్ అయినా జైలుకు వెళ్లే ప్రమాదం ఉందని సీపీఐ నారాయణ సంచలన కామెంట్స్ చేసారు. రేవంత్ రెడ్డి పులి మీద సవారీ చేస్తున్నారని.. మధ్యలో ఆపేస్తే పులి తినేస్తుందని అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన జన్మస్థలం జైళ్లను బాగుచేయాలన్నారు. న్ కన్వెన్షన్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బుసకొట్టి ఊరుకున్నారన్నారు. హైడ్రా పనితీరు అభినందనీయమని కొనియాడారు.ప్రభుత్వ ఆఫీస్లు కూడా కూల్చాలని ఎంఐఎం అంటోందన్నారు.

## 100 కోట్ల రూపాయల కలెక్షన్స్ మార్కు...

**మన సాక్షి గొంతుక డెస్క్**



విలక్షణ నటుడు చియాన్ విక్రమ్ హీరోగా నటించిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'తంగలాన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించింది. చియాన్ విక్రమ్ కెరీర్లో 26 కోట్ల రూపాయల బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే కలెక్షన్స్ అందుకుంది. కొత్త మూవీస్ రిలీజ్ అవుతున్నా 'తంగలాన్' సినిమా సెకండ్ వీక్ లో తమిళనాడు, ఏపీ, తెలంగాణ అంతటా స్ట్రాంగ్ హెూల్డ్తో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఈ సినిమా తాజాగా 100 కోట్ల రూపాయల కలెక్షన్స్ మార్కు చేరుకోనుంది. ఈ నెల 30న నార్త్ లో "తంగలాన్" రిలీజ్కు రెడీ అవుతోంది. ఈ క్రమంలోనే ఇప్పుడు తంగలాన్ చిత్రం హిందీ వెర్షన్ రిలీజ్కు సిద్ధమైంది. ఈ మేరకు 'బంగారు వీరుడు ఉత్తర భారత దేశానికి ఆగస్టు 30న వస్తున్నాడు. ఈ ఎపిక్ స్టోరీని చూసి ఆనందించేందుకు సిద్ధంగా ఉండండి' అంటూ పోస్ట్ పెట్టారు.



# కృష్ణాష్టమి వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, కృష్ణుని,వేషధారణలో పల్లపు రామకృష్ణ, ఉట్టి కొట్టాడు, రామలింగేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి అనంతరం పూజారి జంగిలి అంజనేయులు మాట్లాడుతూ, నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు,శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారు,ఊయల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహమును పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు కీర్తనలు పాడతారు,పుర వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళుఅని పిలుస్తారు.భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది, కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది,దుష్టశిక్షణ శిష్ట రక్షణఅన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు, కృష్ణభగవానుడుమహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన మహా భాగవతం కథలను విన్నాదృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు,వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి, అని అన్నారు, ఈ కార్యక్రమంలో, పూజారి జంగిలి శ్రీరామ్, దామెర సురేష్, మన పెళ్లి బాలరాజు, సిద్ధులు, ఇజ్జగిరి నారాయణ, బత్తిని బాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామి దర్శనం.



మన సాక్షి గొంతుక ప్రతినిధి
బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దేశ్వర స్వామి నీ వాస్విక్ ఫౌండేషన్ అధినేత చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, మరియు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, దంపతులు సిద్దేశ్వర స్వామిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు,ఈ కార్యక్రమంలో తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

**మనసాక్షి గొంతుక ప్రతినిధి
బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు గ్రామంలో నడిగోట్టు సురేష్, పాలు ఇచ్చే ఆవు ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది, కండ్ల ముందు ఆవు చనిపోవడంతో సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు, సుమారు 90 వేల రూపాయలు ఆవు చనిపోవడంతో, ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో

# అభివృద్ధి పథంలో శంషాబాద్ మున్సిపాలిటీ





**సిసి రోడ్డు పనులను ప్రారంభించిన యువ నాయకులు తోకల మురళి కృష్ణ**

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డుల్లో పోచమ్మ బస్తీ,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ కోలన్. సుష్మ మహేందర్ రెడ్డి, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి సహకారముతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు పనులను ప్రారంభించిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ. ఈ సందర్భంగా యువ నాయకులు మురళి కృష్ణ మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందుతుందని, అలాగే 8వ వార్డు కూడా అభివృద్ధి పదంలో చెందుతుందని,ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ.8వ వార్డు అభివృద్ధి చేయుచున్న కౌన్సిలర్ విజయలక్ష్మి యువ నాయకులు తోకల మురళి కృష్ణ, ధన్యవాదాలు తెలియజేసిన కాలనీ ప్రజలు యువకులు. కార్యక్రమంలో పాల్గొన్న వారు. బిజెపి సీనియర్ నాయకులు శీలం రవి, నవీన్, శివ, శీలం వివేకానంద, ప్రవీణ్, పాల్గొన్నారు.



## లింగం ధన 9 రేకుల గ్రామంలో ఘనంగా పోతురాజు బోనాలు

**పోతురాజుకు తొలి బోనము సమర్పించిన రాజమోని కుటుంబం**

**మన సాక్షి గొంతుక /జులై 26/రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

కేశంపేట మండల పరిధిలో తొమ్మిది రేకుల, లింగం ధన తదితర గ్రామాలలో అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లికి బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సాంస్కృతి సాంప్రదాయాలను అనుసరిస్తూ ప్రకృతి దైవాన్ని భావించి గ్రామములో ప్రజలంతా బోనాలు,అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజమోని కుటుంబం, తొలి బోనం పోతురాజుకు భోజనం చేసి నైవేద్యం సమర్పించి,లో పోషమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఒడి బియ్యం పోసి. మహిళలు బోనాలు నెత్తినెత్తుకొని గ్రామంలోని ప్రధాన వీధులలో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు. గ్రామ దేవతలకు బోనాలు నైవేద సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. మహిళలు అందంగా అలంకరించిన బోనాలనుపోచమ్మ ఆలయాల చుట్టూ ఊరేగించారు. బోనాల ఉత్సవాల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించారు, ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ కృష్ణ జన్మష్టమి...

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి.వేడుకల్లో భాగంగా స్థానిక ఏబివిపి జిల్లా నాయకులు చిలువేరు హర్ష వర్ధన్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు కేవలం భగవంతుడే కాదు నేటి మానవాళికి ఆదర్శప్రాయం,వారు చెప్పిన ధర్మ మార్గాలలో యువత అంత నడవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో యాకూబ్ రాజు,రాము,బన్నీ,రాజు, కార్తీక్,కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## గీతాశ్రమం లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మా ష్టమి వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(ఆగస్టు 26):**

జనగామ జిల్లా కేంద్రంలోని గీతాశ్రమం లో సోమవారము శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా దేవాలయ అధ్యక్షులు కోడిపాక ప్రభాకర్ సమక్షంలో ఆలయ పూజారి పూజలు నిర్వహించగా అనంతరం ఓం సాయి గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమములో వివిధ పాఠశాలల నుండీ వంద మంది విద్యార్థులు శ్రీకృష్ణ,గోపికా వేషధారణలతో పాల్గొని భగవద్గీత శ్లోకాల పఠనం చేశారు.మైత్రేయి నృత్య అకాడమీ సుకేష్ మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్తులు ప్రధర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు.రవికాంత్ వ్యాఖ్యానం చేయగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్తులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమములో ఆలయ ప్రతినిధులు బాలరాజు,నాగరాజు,ధశరథం, రామకృష్ణ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని ఆదివారం నాడు పరామర్శించిన

## టీఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలో గల సంతాపూర్ అనే గ్రామంలో దళితుడైన జంగయ్య అనే వృద్ధుడి చెమటోడ్చి సంపాదించిన మూడెకరాల 15 గుంటల భూమిని అక్కడ మార్కెట్ రేటు తక్కువలో తక్కువ ఎకరాకు 85 లక్షలు పలికే భూమిని మాయ మాటలు చెప్పి మభ్యపెట్టి తుక్కుగూడ లో ఒక బిల్డింగ్ కొనిస్తామని చెప్పి ఆ కిరాయి డబ్బులుతో హాయిగా జీవితాన్ని గడపవచ్చని నమ్మించి మూడెకరాల 15 గుంటల భూమిని కేవలం కోటి రూపాయలకే మాట్లాడుకుని 25 లక్షల రూపాయలు చేతిలో పెట్టి 75 లక్షల రూపాయల చెక్కులను రాసిచ్చి మూడెకరాల 15 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న మోసగాడు అట్టి భూమిని ఎకరాకు 68 లక్షల రూపాయల చొప్పున ఇతలకు అమ్మి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాడు అయినప్పటికీ సదరు భూమి యజమాని అయినటువంటి జంగయ్యకు మాత్రం 25 లక్షల రూపాయలు కాకుండా మిగతా రూపాయలు ఇవ్వకపోవడంతో బహుజన నాయకులందరూ ఏకమై ఎదురు తిరిగి దళితుడైన జంగయ్యకు అండగా నిలవడంతో రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి వ్యక్తులు తోకముడిచి రెండు ఎకరాల 15 గుంటల భూమిని తిరిగి జంగయ్య కు రిజిస్ట్రేషన్ చేస్తామని ఈరోజు సోమవారం నాడు తెలపడం జరిగింది



# రాబోయే ఎన్నికల్లో

# భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంఖాయం

## మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ వేడుకల మందిరం లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు "వర్క్ షాప్" కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు దశమంత రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో అతిపెద్ద దేశం భారతదేశం అని అందులో భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ అని భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతి 6 సంవత్సరాలకు జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమంలొ భాగంగా సెప్టెంబర్ ఒకటో తేదీన ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి బూత్ లో ప్రతీ కార్యకర్త 200 సభ్యత్వాన్ని నమోదు చేయాలని రాష్ట్రం మొత్తంలో 50 లక్షల సభ్యత్వాన్ని టార్గెట్ గా నిర్ణయించుకున్నారని ప్రతి నాయకుడు ఇందులో భాగస్వామ్యం కావాలని ప్రతి వర్గాన్ని దళిత గిరిజన మైనారిటీ రైతులు నిరుద్యోగులు యువత ప్రతి ఒక్క వర్గాన్ని చేరాలని భారతీయ జనతా పార్టీ గతంలోనే సభ్యత్వ నమోదులో ప్రపంచంలోనే అత్యధిక పార్టీ సభ్యత్వం కలిగిన పార్టీగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించుకుందని ఈసారి మరింత సభ్యత్వాన్ని పెంచి ప్రతి వర్గానికి చేరువై సభ్యత కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఆ హామీలను నెరవేర్చలేక ప్రజాభిమానం కోల్పోతుందని రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి ఈ రాష్ట్రంలో వస్తుందని విశ్వాసంతో పని చేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కొంతం శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్.ఎన్ రెడ్డి,ఎస్.విద్యాసాగర్ రెడ్డి,ఉడుగుల రమేష్,లేగ రామ్మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు శివరాజ్ యాదవ్,సౌడ రమేష్,దుబ్బ రాజశేఖర్,హరిశ్చంద్ర గుప్తా,రాజు నాయక్ పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్,వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సభ్యత్వ ప్రముఖులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా

# మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

## -మంచిర్యాల కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి డూర్కే మోహన్




**మన సాక్షి గొంతుక, ఆగస్టు 26. (చెన్నూర్)**

చెన్నూర్ నియోజకవర్గం మంచిర్యాల జిల్లా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాదు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరిగింది. మంచిర్యాల జిల్లా సంక్షేమ వసతి గృహాలపై కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి డూర్కే మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు దాటిన మెస్ కాస్మోటిక్ చార్జీలు పెరిగిన ధరకులంగా పెంచడం లేదు ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన పెంచడం లేదు. దాని ద్వారా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు రుచికరమైనటువంటి భోజనం అందడం లేదని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడడం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి. పెరిగిన ధరలు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్లో విద్యార్థులకు ప్యాకెట్ మనీ నెలకి వెయ్యి రూపాయలు చెల్లించాలి. మంచిర్యాల జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలంబిస్తున్న సందర్భంగా వసతి గృహాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి మరుగుదొడ్లు మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి నాణ్యమైన భోజనం అందించాలి. ప్రతి నెల హాస్టల్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నుండి విద్యార్థులను కాపాడాలని కెవిపిఎస్ మంచిర్యాల జిల్లా కమిటీ కోరుతుంది. లేని ఎడల భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడం జరిగింది.

# జూట్ బ్యాగ్ తయారీ మహిళలకు

# సర్టిఫికేట్ లు అందజేత

**మన సాక్షి గొంతుక /సిద్దిపేట**



మిట్టపల్లి లో జూట్ బ్యాగ్ తయారీపై ఎంటర్ప్రెన్యూర్షిప్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. భారత ప్రభుత్వ ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖను స్పాన్సర్ చేశారు మిట్టపల్లి లో నాలుగు వారాలు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు జూట్ లంచ్ బ్యాగ్లు జూట్ పౌచ్ జూట్, జూట్ ఫోల్డర్లు జూట్ లగేజ్ బ్యాగ్లు జూట్ ల్యాప్టాప్ బ్యాగ్ల తయారీ గురించి తెలుసుకొని సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమం నిన్న నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ దశరథ్ ఐఇడిఎస్ ,ఎం ఎస్ ఎం ఈ, డీఎఫ్ఓ బాలనగర్ హాజరయ్యి ఫీడ్బ్యాక్లో, పాల్గొన్నారు తన సొంత గ్రామమైన మిట్టపల్లిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీ దశరథ్కు మిట్టపల్లి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామంలో తొలిసారిగా ఈ కార్యక్రమం నిర్వహించినాట్లు ఆయన తెలిపారు. జూట్ బ్యాగ్ వ్యాపారాన్ని ప్రారంభించడం పట్ల తమకు నమ్మకం ఉందని, ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులను అందించడం ద్వారా నో ప్లాస్టిక్ విప్లవంలో భాగం కావాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిని అన్నారు శ్రీ దశరథ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివిధ ఎం ఎస్ ఎం ఈ పథకాలు, ప్రాజెక్ట్ రిపోర్టు తయారీ వారి వ్యాపారాన్ని ప్రారంభించడానికి నమోదు ప్రక్రియ గురించి వివరించారు కొత్త పథకం పీఎం విశ్వకర్మ గురించి వివరించారు ఈ పథకాన్ని , ప్రేరేపించి. సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రాశ్రీత్ ఎంటర్ ప్రైజేస్ గడ్డం సుదర్శన్ కిరణ్మయి చారి పలువురు పాల్గోన్నారు